








## వరద నష్టం పనులకు రూ.11,713.49 కోట్లు

# విడుదల చేయండి

- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలను తిరిగి చేర్చండి
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి
- కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

8

**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్‌ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఆ మూడు జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో కొనసాగించాలి**

వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర

## రైతాంగ వ్యతిరేక చర్యలు

# మానుకోవాలి

### సీఎం రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి-** అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించడంతో పాటు మద్దతు ధరతో పాటే రైతుల అకౌంట్లలో బోనస్ వేయాలని లేఖలో కోరిన పెద్ది సుదర్శన్ రెడ్డి

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి..

**విషయం :** రైతు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లింపుల గురించి



రైతుపండించిన ధాన్యానికి బోనస్ గురించి గత ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతీ పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించారు.అందులో ప్రధానమైనది వరి పంట.ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు.ఆనాడు ఉన్న 2183 రూపాయల మద్దతు దరను మ్యానిఫేస్టోలో 500/- రూపాయలను కలుపుతూ విడుదల చేసారు.సదరు దర దొడ్డు రకాలకు ఉన్నది.అయితే సన్న రకానికే మద్దతు దర ఇస్తాం దొడ్డు రకం ధాన్యానికి ఇవ్వమంటూ మోసపూరిత ప్రకటన చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రంలో నేడు వరి సాగైన విస్తీర్ణం సుమారు 60,39,000 వేల ఎకరాలు.దిగుబడి అంచనా ఈ ఖరీఫ్ కు1,46,28,000 మెట్రిక్ టన్నులు ఇందులో సన్న రకాల సాగు విస్థిర్ణం 36,80,000 ఎకరాలు.. సన్నదాన్యం దిగుబడి అంచనా 88,09,000 మెట్రిక్ టన్నులు,దొడ్డు రకాల సాగు విస్థీర్ణం 23,59,000 ఎకరాలుంటే, దొడ్డు ధాన్యం దిగుబడి అంచనా 58,18,000 మెట్రిక్ టన్నులుగా ఉందని ప్రభుత్వం ఇటివల అంచనా వేసినట్టు ప్రకటన చేసింది.మొత్తం అన్ని రకాల ధాన్యాలకు 500 బోనస్ ఇవ్వాలనే బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది.ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి. రైతు వ్యతిరేక,రైతులను ఆగం చేసి నిర్ణయాలు కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తే వారి నాశనం వారే కొనితెచ్చుకున్న వారవుతారు..

ఈ ఖరీఫ్ కు అంచనా వేసిన 1,46,28000 మెట్రిక్ టన్నుల దాన్యానికి బోనస్ 500 రూపాయలు అంటే సుమారు 7314 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. సన్న రకాలకు సంబందించి 88,09,000 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారో అందుకు సంబందించి కేంద్ర ప్రభుత్వం పెంచిన మద్దతు దర 2320 రూపాయలుగా ఉంది.హామీ ఇచ్చిన 500 బోనస్ కలుపుకుని 2820/- రూపాయలు అవుతుంది..అంటే సన్నరకం దాన్యానికి సుమారు 4404 కోట్ల రూపాయల బోనస్,దొడ్డు రకం వడ్లకు 2909 కోట్ల రూపాయలు బోనస్ రూపంలో చెల్లించాల్సి ఉంటుంది.. ఈ మొత్తం దాన్యంలో కోతలు పెడుతూ ప్రభుత్వం క 47 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కొనుగోలు చేస్తుంది..ఈ ధాన్యానికి 2350 కోట్లు వెచ్చిస్తుంది..అంటే మొత్తం ధాన్యం కు ఇచ్చే బోనస్ 7314 కోట్లు ఉంటే ప్రభుత్వం రైతును మోసం చేస్తూ కేవలం 2350కోట్లు మాత్రమే బోనస్ చెల్లించే విదంగా కొర్రీలు,కోతలు పెడుతుంది..ఈ చర్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుకోలు కేంద్రాల వద్ద అమ్మితేనే బోనస్ ఇస్తామనటం సరైనది కాదు.. క్రాఫ్ బుకింగ్ పోర్టల్ లో వ్యవసాయ శాఖ వద్ద రైతు వివరాలు,పంట విస్థీర్ణం వివరాలు నమోదై ఉన్నాయి.దాని ఆదారంగా దిగుబడిని వ్యవసాయ శాఖ అంచనా వేసింది.అంచనా వేసిన మొత్తం ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.. సన్నరకం బోనస్ తో కలిపి 2820 రూపాయలకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంది.ప్రైవేటు వ్యాపారులు,మిల్లర్లు,ఇతర ట్రేడర్లు ఇప్పటికే పచ్చి వడ్లను తేమశాతం పరిగణలోకి తీసుకోకుండా 2600/- రూపాయల నుండి 3000/- రూపాయలు వరకు మార్కెట్ లో అమ్ముడవుతుంది..అలా జరిగినప్పుడు రైతులు తమ పంటకు ఎక్కువ దర వచ్చే చోటనే అమ్ముకుంటారు..కాంగ్రేస్ ప్రభుత్వం బోనస్ తో కలుపుకున్నా 2820 రూపాయలు మాత్రమే అవుతున్నప్పుడు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మితే రైతుకు 200 రూపాయల నష్టం జరుగుతుంది..రైతులు ప్రభుత్వ కేంద్రాల్లో పంటను అమ్మలేదనే సాకుతో బోనస్ ను ఎగ్గొట్టే ప్రయత్నం కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తుంది..ప్రదానంగా రైతు ఎక్కడ తన ధాన్యాన్ని అమ్మినా బోనస్ ను చెల్లించాల్సిందేనని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.. ఉదాహరణకు ఒక రైతు తన ఎకరం సాగు చేసి 30 క్వింటాల్ల పంట వచ్చింది అనుకున్నప్పుడు సదరు రైతు పండించిన పంట వ్యవసాయ శాఖ క్రాఫ్ బుకింగ్ పోర్టల్ లో నమోదు అయి ఉంటుంది కాబట్టి,సదరు రైతు ధాన్యాన్ని ఎక్కడ అమ్ముకున్నా అతని 30 క్వింటాళ్ళకు సంబందించిన 15వేల రూపాయలను సదరు రైతు ఖాతాలో జమ చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది.

10...

## బాలానగర్ నూతన సీఐగా నర్సింహారాజు బాధ్యతలు స్వీకరణ



**కూకట్‌పల్లి, అక్టోబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా టి. నరసింహ రాజు సోమవారం బాధ్యతలు చెప్పటారు. గతంలో పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పని చేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సీఐగా ఉన్న నవీన్ కుమార్ రాజేందర్ నగర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ స్థానికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదన్నారు. అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు గాని అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే మా దృష్టికి తీసుకొని రావాలని వారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్తామన్నారు. బాలానగర్ పరిధిలోని ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి !





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** హయత్ నగర్ డివిజన్ లోని భూలక్ష్మి నగర్ లో శ్రీ దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీ వాసులు ఏర్పాటు చేసినా అమ్మ వారి మండపాన్నీ దర్శించుకొని పూజ కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి . ఈ కార్యక్రమం లో భాజపా నాయకులు సురేష్ వెంకట్ రెడ్డి ,అరుణ్ మరియు కాలనీ వాసులు తదితరులు

## కూతురు పెళ్లికి రావాలంటూ సీఎం చంద్రబాబుకు ఆహ్వానం అందజేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** తన కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సోమవారం శుభలేఖ ను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కూడా చంద్రబాబును కలిశారు. వారు కొద్దిసేపు రాజకీయ పరిణామాల పై చర్చించారు.

# బుల్డోజర్ల పాలనకు స్వస్తి చెప్పాలి

**బీఆర్ఎస్ నేత దాసోజు**



**హైదరాబాద్, అక్టోబర్7, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.5 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌తో మూసీ నది అందాల ప్రాజెక్టును ప్రతిపాదించినప్పటికీ, ఈ ప్రాజెక్టు అమలులో లక్షలాది మంది నిరుపేద కుటుంబాలను పునరావాసం లేకుండా బలవంతంగా వెళ్ళగొడుతుండటం, వారి ఇళ్లను కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ శ్రవణ్ దాసోజు విమర్శించారు.

**బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం - నిర్దాక్షిణ్య పాలనకు సంకేతం**

రాష్ట్ర ప్రభుత్వం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహా బుల్డోజర్ విధానాన్ని అనుసరిస్తూ, మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలను రాత్రికి రాత్రే బలవంతంగా వెళ్ళగొడుతూ, వారి ఇళ్లను కూల్చివేయడం, ఇందిరా గాంధీ ఇచ్చిన "రొటి, కపడా, మకాన్" హామీని తారుమారు చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పర్యావరణవేత్తలు మరియు ప్రజలతో సంప్రదింపుల లోపం

మూసీ నది ప్రాజెక్టు పర్యావరణవేత్తలు, పట్టణ ప్రణాళికకర్తలు, మరియు ప్రభావిత వర్గాలతో సరైన స్థాయిలో సంప్రదింపులు లేకుండా చేపట్టడం ప్రజాస్వామ్య పద్ధతులను తారుమారు చేసే చర్య అని డాక్టర్ శ్రవణ్ విమర్శించారు. పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజల జీవనోపాధిపై దీని ప్రభావాన్ని వివరించారు.

**చట్టాన్ని పాటించకుండా బుల్డోజర్ పాలన**

477 జారీ చేసి చట్టాన్ని పాటించకుండా ప్రభుత్వం జరిపిన ఈ చర్యలు ప్రజల హక్కులను కించపరిచే విధంగా ఉన్నాయని డాక్టర్ శ్రవణ్ అన్నారు. ఈ చట్టం మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రూపొందించబడింది, ఇది ప్రజల పునరావాసానికి సంబంధించిన ప్రధాన చట్టమని ఆయన గుర్తుచేశారు.

**తప్పుపట్టిన అడ్మినిస్ట్రేషన్ సెర్ప్ నియామకం**

రాజకీయ నాయకుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం, ఈ ప్రాజెక్టు పర్యవేక్షణకు ఎస్.ఇ.ఆర్.పి అధికారి నియామకాన్ని చేయడం ద్వారా మునిసిపల్ అంశాలకు సంబంధించిన ఎం.ఇ.పి.ఎం.ఎ (%వీజూహీూ%) అధికారి స్థానంలో తప్పుగా వ్యవహరించింది. పట్టణ ప్రాధాన్యత కలిగిన ఈ ప్రాజెక్టుకు పట్టణ వాసుల పై ప్రయోజనం కలిగే విధంగా వ్యవహరించ లేక పోయిందని విమర్శించారు.

**ప్రజల హక్కుల ఉల్లంఘన**

మూసీ నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు చట్టబద్ధంగా ఉన్న వారు, వారు ఆ స్థలాన్ని కొనుగోలు చేసి, సంవత్సరాలుగా పునరావాసం కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ప్రభుత్వం వారి ఇళ్లను రాత్రికి రాత్రే కూల్చివేయడం, పునరావాస ప్రణాళిక లేకుండా వారి హక్కులను దారుణంగా ఉల్లంఘించడం అని డాక్టర్ శ్రవణ్ అన్నారు.

ప్రతిపాదనలు

1. GO No. 477ను వెంటనే రద్దు చేయాలి.
2. ప్రభావిత వర్గాలతో నేరుగా సంప్రదింపులు జరిపి వారితో నేరుగా మాట్లాడాలి
3. పూర్తిస్థాయి పునరావాస ప్రణాళికను రూపొందించి పారదర్శకతతో ప్రజలకు అందుబాటులో ఉంచాలి.
4. రూ. 1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు ఖర్చు వివరాలను పూర్తిగా వివరించి ప్రజలకు తెలియజేయాలి.

మూసీ నది పునరుద్ధరణ - ప్రజల కోసం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో పర్యావరణ పరిరక్షణ ప్రజల హక్కులను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో పారదర్శకత మరియు బాధ్యత చూపించాలని డాక్టర్ శ్రవణ్ దాసోజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# కిడ్నాప్,హత్య కేసులో ఐదుగురి అరెస్టు: ఒకరు పరారీ







**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7:(నవభూమి ప్రతినిధి)** 05.10.2024న 0400 గంటలకు, శ్రీమతి నుండి మనిషి తప్పిపోయినట్లు ఫిర్యాదు అందింది. కోయ్ హేమ భర్త వెంకటప్పన్న రెడ్డి, వయస్సు 40 సంవత్సరాలు, : గృహిణి, %=/శీ% తూర్పు సాయినగర్, ఆల్విన్ కాలనీ, జగద్గిరిగుట్ట, 04.10.2024 తెల్లవారుజామున ఆమె భర్త కోయి వెంకటప్పన్న రెడ్డి వయస్సు: 54 సంవత్సరాలు, %ూఎఎ%: మేఘా వద్ద %ూ+వీ% ఇంజినీరింగ్ - ఇన్‌ఫ్రాస్ట్రక్చ్ లిమిటెడ్, బాలానగర్ డ్యూటీ కోసం ఇంటి నుండి బయలుదేరి తిరిగి రాలేదు ఫో కాల్స్ కూడా ఎత్తలేదు. పై ఫిర్యాదు మేరకు క్రైం నెం.1112/2024 యు మ్యాన్ మిస్సింగ్ కేసునమోదుచేసిదర్యాప్తు చేపట్టారు.విశ్వసనీయ సమాచారం మేరకు, నిన్న అంటే 6-10-2024న వనపర్తి జిల్లా కొత్తకోటలో -2 నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తప్పిపోయిన వ్యక్తి కోయ వెంకటప్పన్న రెడ్డి మరియు ఎ-1: బత్తిన ద్వారక ఎన్ రెడ్డి గత 4 సంవత్సరాలుగా ఒకరికొకరు తెలుసునని వారు విచారణలో ఒప్పుకున్నారు. వారు 2021 %డ% 2022 సంవత్సరాల్లో కాకినాడ పోర్ట్‌లో క్యాటరింగ్ క్లీనింగ్ సేవల వ్యాపారం చేసారు ఆర్థిక లావాదేవీల కారణంగా వారి మధ్య కొన్ని గొడవలు జరిగాయి. ద్వారకా నాథ్ రెడ్డి తనకు 28 లక్షలు చెల్లించాలని తప్పిపోయిన వ్యక్తి చెప్పగా, నిందితుడు అల్ కాకిన నుండి తప్పించుకున్నాడు. %ఖ%. వెంకటప్పన్న రెడ్డి తన కుటుంబంతో పాటు ఈస్ట్ సాయి నగర్, ఆల్విన్ కాలనీకి చెందిన వ్యాపారాన్ని మూసివేసి, 2022 నుండి అద్దె ఇంట్లో నివసిస్తున్నారు బాలానగర్‌లోని చేరారు. రెండు నెలల క్రితం కె.వెంకటప్పన్నారెడ్డి తిరుపతిలో నివాసం ఉంటున్న ద్వారకానాథరెడ్డి వద్దకు వచ్చాడు. కె. వెంకటప్పన్న రెడ్డి తిరుపతిని తన డబ్బును తిరిగి ఇవ్వమని కోరినప్పుడు అల్ చెక్కులు ఇచ్చాడు. తదనంతరం, చెక్కులు బౌన్స్ అయ్యాయి, మృతుడు తిరుపతికి వెళ్లి 06.10.2024లోగా మొత్తాన్ని చెల్లించాలని అల్ సెటిల్‌మెంట్‌పై ఒత్తిడి చేశాడు. ద్వారకా నాథ్ రెడ్డి మనస్తాపం చెంది, %ఎ% చెల్లింపును ఎగ్గొట్టడానికి %ఖ%. వెంకటప్పన్న రెడ్డిని తొలగించాలని నిర్ణయించుకున్నాడు, ఆపై అతను తన స్నేహితుడు %ూ%-2: సుధాకర్ రెడ్డితో చర్చించాడు, దీనికి -2: సుధాకర్ కూడా అంగీకరించాడు. కె. వెంకటప్పన్న రెడ్డిని అంతమొందించేందుకు ఇద్దరూ పథకం వేశారు. అతనికి తెలిసిన -3 నుండి -6 నిశ్చితార్థం. అల్ ద్వారకా నాథ్ %ూ%2 సుధాకర్ రెడ్డి వారి ప్లాన్ ప్రకారం 1-10-2024 15 రోజుల క్రితం వెంకట అప్పన్న రెడ్డిపై రికీ చేశారు, 1 నుండి 6 హైదరాబాద్‌కు వచ్చి అతన్ని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారు, కాని వారువిజయం సాధించారు.,04.10.2024న నిందితులు 6 మృతుని కదలికలపై హైదరాబా వద్దకు వచ్చారు, అతను ఆఫీసు నుండి తన ఇంటికి తిరిగి వస్తుండగా రాత్రి 07:45 గంటలకు మైత్రీ నగర్, కూకట్ వద్ద అతనిని అడ్డగించి, బలవంతంగా లాగారు. 31 ఇవీ% 8512 నంబర్ గల కారు ఆల్‌కి చెందినది క్లోరోఫామ్‌ను వర్తింపజేయడం ద్వారా అతనిని గుర్తించలేని విధంగా చేసింది. నేరుగా కొత్తకోట వైపు కారు నడిపారు. వారి పిడుగుపాటుకు అతని చేతులు, కాళ్లు పట్టుకుని బీచుపల్లి నుంచి కృష్ణానదిలోకివిసిరిపారిపోయాడు.నిందితులు వారి ఒప్పుకోలు ప్రకారం, 140(1), 103(1), 238 తీ/ఱ 61 (2) నుండి చట్టంలోని సెక్షన్‌ను మార్చారు.నిందితుల ఒప్పుకోలు అనంతరం బీచుపల్లి బ్రిడ్జి సమీపంలోని క్రిస్‌లో స్విమ్మర్‌ల సహాయంతో సోదాలు కొనసాగింపు ప్రయత్నాలను కొనసాగించారు. బి బ్రిడ్జికి 15 కిలోమీటర్ల దూరంలో పెబ్బేర్ పిఎస్ పరిమితికి చెందిన బూడిదపాడు వద్ద మృతదేహం. అంతేకాకుండా, పరారీలో ఉన్న నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ద్వారకానాథ్ రెడ్డి.

## జ్ఞాపక ఫోటో ఫ్రేమ్ అందజేత



ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి- ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి సోదరుడు యనమల తిరుపతి రెడ్డి తుమ్మలూరు మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ యమ్మ భాష భాస్కర్ రావు మొదలగువారు మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి రెడ్డి జ్ఞాపక ఫోటో ఫ్రేము ను అందజేయడం జరిగింది

## నేటి బతుకమ్మ వేడుకలలో పాల్గొనేందుకు సాయంత్రం ఒక గంట ముందుగానే వెళ్లేందుకు హైదరాబాద్ కలెక్టర్, అనుదీప్ దురిశెట్టి అవకాశం ఇస్తూ ఉత్తర్వులు



**ఖైరతాబాద్ అక్టోబరు 7 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా చేసిన విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగులందిరికి, సంఘం 8వ తేదీన నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో పాల్గొనేందుకు సాయంత్రం కార్యాలయాలనుండి ఒక గంట ముందుగానే వెళ్లేందుకు హైద్రాబాద్ కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ అనుదీప్ దురిశెట్టి అవకాశం మిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు జిల్లా కార్యదర్శి శ్రీ విక్రమ్ కుమార్, సహాధ్యక్షుడు శ్రీ కే ఆర్ రాజ్ కుమార్ ఉపాధ్యక్షుడు శ్రీ కుర్రాడి శ్రీనివాస్ మిగతా జిల్లా కార్యవర్గం, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఫిరోజ్ అహ్మద్ కృతజ్ఞతలు తెలియచేసింది. బతుకమ్మ వేడుకలలో ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ వారు కోరారు

## కళ్యాణ్ నగర్ నుంచి నవజీవన్ నగర్‌కు నాలా పై బ్రిడ్జి నిర్మించాలని బండికి వినతి

**కూకట్‌పల్లి, అక్టోబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ నుంచి నవజీవన్ నగర్ కు నాలాపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ని సోమవారం బాలానగర్ లోని పార్టీ కార్యాలయంలో కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, రామ్మోహన్, పులి శ్రీకాంత్, పులి శివ, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు యువతలో స్నేహభావం పెంపొందిస్తాయి

- ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు
- బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 7 (నవభూమి ప్రతినిధి):** క్రీడల్లో పాల్గొనడం ద్వారా యువతలో పరస్పరం స్నేహభావాన్ని పెంపొందుతుందని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. యాచారం మండలం మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని అన్నారు. అదే విధంగా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని, ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించేందుకు ముందుకు రావాలని కోరారు. క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా యువత దృఢంగా తయారవుతారని, ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించినా తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని చెప్పారు. మాల్ గ్రామ యువత కోసం క్రీడా పోతులను నిర్వహించి విజేతలకు బహుమతులను, నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న బట్టు శ్రీనివాస్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాచారం సిఐ శంకర్ కుమార్, పల్లపు విజయ్, బట్టు లింగం, గొల్లపల్లి భాస్కర్, గుండ్లపల్లి మురళి, మంద లింగం, గెనమోని పెద్దులు, మాజీ వార్డు సభ్యులు దేరంగుల కృష్ణ, చెలిమల బాలకృష్ణ, కల్లూరి గోపి, చిన్నోల శ్రీకాంత్, శ్రీశైలం, కిరణ్ తధితరులు పాల్గొన్నారు.

# అధికారులపై మండిపడ్డ ఈటల

- ఆటోనగర్ నుండి ఉన్న పాత పోచంపల్లి రోడ్డును వెంటనే పునరుద్ధరించాలి





**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఎల్.బి నగర్ నియజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుండి సి ఆర్ ఐ డి ఏ మరయు జింకల పార్కు అడవి నుండి ఉన్న పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధన చేయాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానికులతో కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఎల్బీనగర్ కు విచ్చేసిన సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి ఈటల కు స్వయంగా గోడను నిర్మించి మూసివేసిన పాత పోచంపల్లి రోడ్డు వద్దకు తీసుకువచ్చి చూపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈటెల రాజేందర్ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతం నుండి ఉన్న రోడ్లను పునరుద్ధరణ చేస్తుంటే మీరు ఎందుకు ఆపుతున్నారని అధికారులను హెచ్చరించారు పాత పోచంపల్లి రోడ్డు కొరకు ఫారెస్ట్ మరయు సి ఆర్ ఐ డి ఏ అధికారులకు పాత రోడ్డు హద్దులను వివరించి వినతిపత్రం అందజేశామని అన్నారు, లోపల నుండి ఉన్న మైల్ రాయి మరియు రోడ్డు హద్దులను నిర్మించిన గోడ పైనుండి పర్యవేక్షించి వెంటనే ఈటెల సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారి నుండి కూడా వివరాలు తెలుసుకుని ఇక్కడున్న సమస్యను వారికి వివరించి వెంటనే రోడ్డును పునరుద్ధరణ చేస్తే వేలాది మంది కి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రయాణించే రోడ్డు అని వెంటనే రోడ్డున పునరుద్ధరించాలని అధికారులకు సూచించడం జరిగింది. అదేవిధంగా ఎల్బీనగర్ నుండి అబ్దుల్లాపూర్మెట్ వరకు జాతీయ రహదారి నుండి ట్రాఫిక్ ను అధిగమించే విధంగా ఉన్న ఈ రోడ్డును నా శాయశక్తులతో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజక వర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన మీ ముందు ఉంటానని వెంటనే రోడ్డు పునరుద్ధన చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ దాడులు ఆపాలి : సిపిఎం




**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7(నవభూమి ప్రతినిధి)** పాలస్తీ నాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ దగ్గర నిరసనఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య ఈ దేవదానం పాల్గొని మాట్లాడుతూగాజా పై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని అని అన్నారు దాదాపు 42,000 మంది పిల్లలు, మహిళలు ఈ యూద్ధం వల్ల చనిపోయారని నేటికీ ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని ప్రారంభించి సంవత్సరం అయినదని వామపక్ష పార్టీల కేంద్ర కమిటీల పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఇప్పటికైనా అమెరికా దాని మిత్ర దేశాలు ప్రపంచంలో శాంతిని నెలకొల్పాలని యుద్ధాన్ని ప్రోత్సహించకూడదని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ నాయకులు రావుల స్వాతి, మల్లారెడ్డి కరుణాకర్, కే శీను ఆంజనేయులు నరసింహులు సాధులు, భాష యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఐక్యతను చాటేది బతుకమ్మ పండుగ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని పూజిత ఎన్క్లేవ్, రాజీవ్ గాంధీ నగర్ లలో నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గ మాట్లాడుతూ....పూజిత ఎన్ క్లేవ్ లో.బాచుపల్లి పూజిత ఎన్ క్లేవ్ నందు కో- ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, వీరభద్ర రావు ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పాల్గొని మాట్లాడుతూ.... హిందూ సంప్రదాయాలలో ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలలో ఐక్యతను చాటుతూ అత్యంత వైభవంగా మహిళలంతా గుమిగూడి నిర్వహించుకునే పండుగ బతుకమ్మ అని అన్నారు. రాజీవ్ గాంధీ నగర్ లో.బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో కార్పొరేటర్ గాజుల సుజాత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు హాజరై అమ్మవారికి పూజించడం ద్వారా ఈతి బాధలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, బిఆర్ఎస్ ఎన్ఎంసి అధ్యక్షులు రంగ రాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, సతీష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు విద్యా సాగర్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, యశ్వంత్, పరమేష్, పూజిత వెల్ఫేర్ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన బృందావన్ మెడోస్ కాలనీ ప్రెసిడెంట్ -శశికాంత్



వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన బృందావన్ మెడోస్ కాలనీ, వనస్థలిపురం ప్రెసిడెంట్ పొంగుపాటి శశికాంత్ మరియు వేణు, ప్రభాకర్ సందీప్

# ఇందిరా నెహ్రూ నగర్‌లో ఘనంగా, కొనసాగుతున్న కట్ట మైసమ్మ దేవి పూజలు



**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఉన్న శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘనంగా పూజలు జరుగుతున్నాయి. సోమవారం మహా చండి అవతారంలో అమ్మవారిని అలంకరించి ఆలయ నిర్వాహకులు కన్నమల్ల నాగరాజ్, జి రామ్ చందర్ ,బాలరాజు యాదవ్, రవి ,భూములు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వంతెన ప్రారంభోత్సవంతో ప్రమాదాలకు చెక్

■ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7 (, నవభూమి ప్రతినిధి):** ప్రధాన రహదారిలో దాదాపు మూడున్నర కోట్లతో నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోచేపట్టిన అభివృద్ధి, నేడు మహానగర అభివృద్ధిపై పాలకుల అలసత్వాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఎండగట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహానగరాభివృద్ధిలో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 54 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాం..ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ నిర్మాణాలతో నాడు అడుగడుగునా అభివృద్ధి....నేడు మహానగరాభివృద్ధిపై ఆలోచించేందుకు నగరం నుంచి ఒక్క మంత్రి కూడా లేని దుస్థితి..నాడు నిత్యం సమీక్షలతో మహా నగరాభివృద్ధి...లినేడు మహా నగరాభివృద్ధి పై సమీక్షలు నిర్వహించని వైనం...

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జాతీయ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పెద్దలు కేసీఆర్ గారి మార్గదర్శకత్వంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆలోచనలతో కోట్లాది రూపాయల నిధులతో నగరవ వ్యాప్తంగా 54 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాం. అందులో భాగంగానే మూడున్నర కోట్ల రూపాయలతో ఈ పాదాచారుల వంతెన నిర్మాణం చేపట్టడం జరిగింది. హైదరాబాద్ అంటే సీఎంకు మూసి మాత్రమే కనబడుతుంది....

ఎంతసేపు ఉన్నా ముఖ్యమంత్రికి హైదరాబాద్ అంటే మూసి మాత్రమే కనపడుతుందని గడిచిన 10 నెలల్లో మూసి సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను కూలుస్తూ పాలనను గాలికి వదిలేసారు. అసలు హైదరాబాద్ అంటే కేవలం మూసినే కనపడుతుందా. హైదరాబాద్ నగరంలో రోడ్ల పరిస్థితి, నాలాల పరిస్థితి, మురుగునీరు పరిస్థితి కనిపించడం లేదా..

**నగరం నుంచి ఒక్క మంత్రి కూడా లేకుంటే నగరాభివృద్ధి జరిగేదెలా..?**

మహానగర అభివృద్ధి కోసం నాడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ గారు కోట్ల రూపాయల వెచ్చించి ఎస్ఎన్ డిపి, ఎస్ఆర్ డిపి పనులను చేపట్టి నగరంలో భద్రతాపరమైన ఎన్నో చర్యలను చేపట్టి జంక్షన్ల విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణం, ఫ్లై ఓవర్ల నిర్మాణం, అండర్ పాస్ ల నిర్మాణంతో నిత్యం సమీక్ష చేస్తూ ఎంతో అభివృద్ధి చేశారు. అందులో భాగంగానే నిత్యం రద్దీగా ఉండే బాలానగర్ ఫ్లైఓవర్ ను కోట్లాదిరూపాయలతోనిర్మించాం.మహానగరాభివృద్ధి పై సమీక్ష లేదు, ప్రణాళికలు లేవు..సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి తన వద్దే పెట్టుకోవడం, ఆయన నిత్యం ఢిల్లీకి హైదరాబాద్ కు తిరుగుతూ రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని మరిచారు. ఈరోజు కనీసం నగరం నుంచి ఒక ఎమ్మెల్యేనో, ఎమ్మెల్సీలో మంత్రివర్గంలో లేకపోవడం దారుణం. హైదరాబాద్ నగరాభివృద్ధిపై ఇప్పటివరకు ఒక్క సమీక్ష చేసింది లేదు. ప్రణాళికలు లేవు, అభివృద్ధి లేదు. వాస్తవంలో ఉన్న కుత్బుల్లాపూర్ కు మెట్రోను మరిచి ఊహల నగరమైన ఫోర్త్ సిటీకి ప్రాధాన్యతనివ్వడం సరికాదు2023 అసెంబ్లీ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ కు మెట్రో తెస్తామని దాని ఆవశ్యకతను తెలిపి ఎన్నికల ప్రచారం నిర్వహించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాస్తవంలో ఉన్న కుత్బుల్లాపూర్ ను మరిచి తన ఊహల నగరమైన ఫోర్త్ సిటీకి ప్రాధాన్యత నిస్తున్నారు. ఉన్న నగర అభివృద్ధిని మరిచి ఊహల నగరమైన ఫోర్త్ సిటీకి ప్రాధాన్యతను ఇవ్వడం సరికాదు. ప్రభుత్వం ఇప్పటికైనా హైదరాబాద్ నగరానికి నార్త్ సిటీగా ఉన్న కుత్బుల్లాపూర్ ప్రాంతానికి మెట్రో ను విస్తరించాలి. ఇందులో భాగంగా పారడైజ్ నుంచి బోయిన్ పల్లి, సుచిత్ర, కొంపల్లి మీదుగా మేడ్చల్ కు మెట్రోను విస్తరించడంతోపాటు మరో మార్గంలో భరత్ నగర్ నుంచి బాలానగర్ చౌరస్తా, చింతల్, జీడిమెట్ల, సూరారం మీదుగా గండి మైసమ్మ వరకు మెట్రో విస్తరణ పనులను చేపట్టాలి. లేకపోతే మెట్రో సాధన సమితితో మెట్రో సాధనకై ఉద్యమిస్తాం.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు జీడిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# నర్కుడ అమ్మపల్లిలో బతుకమ్మ సంబరాలు

■ ఘనంగా వేడుకలు నిర్వహించిన మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజ్

■ వేడుకలలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ నవభూమి, ప్రతినిధి,అక్టోబర్ 08-** రంగారెడ్డి జిల్లాశంషాబాద్ మండలం నర్కుడా అమ్మపల్లి దేవాలయం వద్ద మాజీ జడ్పీటీసీ తన్వి రాజు ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరలో రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన అక్కచెల్లెమ్మ లతో కలసి బతుకమ్మ ఆడిపాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి.. తెలంగాణ ప్రజల జీవన విధానానికి ప్రతీకగా నిర్వహించుకునే బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. అక్టోబర్ రెండో తారీఖున అమావాస్యతో మొదలైన సంబురాలు.. అక్టోబర్ 10వ తేదీన సద్దుల బతుకమ్మతో పూర్తికానున్నాయని పండుగ విశిష్టత తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నీరటి రాజు, ముదిరాజ్, చంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, చుట్టు ప్రక్కన గ్రామాల నుండి ప్రజలు, భారీ ఎత్తున మహిళలు స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



## ఈనాడు కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

### సంబరాల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు





**కూకట్‌పల్లి , అక్టోబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఈనాడు కాలనీలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అందంగా అలంకరించిన బతుకమ్మల చూట్టూ ఆట పాటలతో సందడి చేశారు. ఈ వేడుకలకు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు పాల్గొని స్థానిక మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మహిళలు, పాల్గొన్నారు.


## బలరాం నగర్‌లో కార్పొరేటర్ పూజలు



**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బలరాం నగర్ లో కాలనీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద సోమవారం డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనను ఘనంగా సన్మానించారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

### టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్



**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** బిఎన్ రెడ్డి నగర్ డివిజన్లో వింజమూరు శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మా కుటుంబం సదాశివుడు, కుట్ట నరసింహ యాదవ్, ఉమేష్ గౌడ్, పాశం అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పండుగల ద్వారా ఆధ్యాత్మిక భావం పెంపొందుతుంది

- సంస్కృతికి సాంప్రదాయాలకు ఆలవాలమైనవి పండుగలు
- ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్‌నగర్ అక్టోబర్07 (నవభూమి )** పండుగల ద్వారా ఆధ్యాత్మిక భావం పెంపొందుతుందని సంస్కృతి సాంప్రదాయాల కాలవాలమైనవి పండుగలని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సోమవారం లిపెండ్లిమడుగు రాజు గౌడ్‌లి ఆధ్వర్యంలో దుర్గ మాత మండపంలో ఐదవ రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రుల్లో భాగంగా గూడూరు గ్రామంలో ప్రజలందరూ పార్టీలకు అతీతంగా అమ్మవారికి పూజలు జరిపిస్తున్నారనిఇది ఎంతో సంతోషమని అన్నారు. గూడూరు గ్రామంలో చిన్నారుల ఎంతోమంది అమ్మవారు దీక్షలో ఉండటం విశేషం అన్నారు. అమ్మవారు నవరాత్రులు ప్రతి ఒక్కరు కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు, హిందూ సాంప్రదాయక కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని భక్తి భావనలతో ఉండాలని సూచించారు రాబోయే రోజులలో హిందూ సాంప్రదాయ కార్యక్రమాలకు తన వంతు సహాయం ఉంటుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.

## పద్యం మనేది సరళమైనా పదాలతో రాసినప్పుడు ప్రజల్లో చేరుతాయి





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7:(నవభూమి ప్రతినిధి)** అవధాని, పద్య సారస్వత పీఠం వ్యవస్థాపక అద్యక్షుడు అవుసుల భానుప్రకాశ్ రచించిన ట్రెండింగ్ పద్యాలు పుస్తక పరిచయ కార్యక్రమం సిద్దిపేటలో వ్యాసమహర్షి యోగా సెంటర్ లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోగులపాటి కృష్ణమోహన్ ఆత్మీయ అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పద్యమనేది సరళమైన పదాలతో రాసినపుడే ప్రజల్లోకి చేరుతాయని అన్నారు. యువావధాని అవుసుల భానుప్రకాశ్ ట్రెండింగ్ పద్యాల పేరుతో ఆంగ్ల పదాలను తెలుగు పదాలతో సంధి చేస్తూ నేటి యువత కు అవసరమైన పద్యాలను చక్కగా అందజేశారని అన్నారు. ఈ పుస్తకం ప్రతి ఒక్కరికి చేరేలా కవులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత అవుసుల భానుప్రకాశ్ మాట్లాడుతూ నేటి యువత పలురకాలుగా వ్యసనాలకు బానిసలై దారి తప్పుతున్నారని, వారికి అవగాహన కల్పించేందుకు సులభ పదాలతో ఆంగ్ల పదాలను ఇమిడ్చి పద్యాలను ట్రెండింగ్ పద్యాలు పేరుతో పుస్తకం ముద్రించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి వరుకోలు లక్ష్మయ్య సభాధ్యక్షత వహించి పుస్తకంలోని పలు పద్యాలను రాగయుక్తంగా ఆలపించగా.. ప్రముఖ కవయిత్రి, సమీక్షా సమ్రాజ్ఞి సరస్వతి రామశర్మ చక్కగా పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో బాలసాహిత్య కవి ఉండ్రాళ్ళ రాజేశం, రాజ్ కుమార్ బస్వ, ఐత చంద్రయ్య, ఎన్నవెళ్ళి రాజమౌళి, సీనియర్ జర్నలిస్టు కొమరవెల్లి అంజయ్య, సింగీతం నరసింహారావు, దాసరి శాంతకుమారి, తిరుమల కాంతి కృష్ణ, ఎడ్ల లక్ష్మి ప్రభృతులు పాల్గొన్నారు.

## జీవో నంబర్ 11ను యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలి

- జేఎన్టీయూ హెచ్ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.బి.రాజేష్ ఖన్నా, కార్యదర్శి డా.కె.శ్రీనివాస్ రెడ్డిలు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** జీవో నంబర్ 11ను యుద్ధ ప్రాతిపదికన అమలు చేసి, కాంట్రాక్ట్ అధ్యాపకుల జీవన స్థితిని మెరుగుపరచాలని జేఎన్టీయూ హెచ్ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.బి.రాజేష్ ఖన్నా, కార్యదర్శి డా.కె.శ్రీనివాస్ రెడ్డి లు డిమాండ్ చేశారు. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ లోని కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ జీవో 11 నీ పూర్తిగా అమలు చేయాలన్న డిమాండ్‌తో రెండవ రోజు సోమవారం రిలే నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక సాంకేతిక విశ్వవిద్యాలయం అయిన జేఎన్టీయూ హెచ్ ను, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన తెలంగాణా ఎకనామిక్ గ్రోత్ స్టోరీ లో ముఖ్యమైన ఆస్తిగా పేర్కొందన్నారు. తమ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంలో జేఎన్టీయూ హెచ్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం పేర్కొన్న విజయాన్ని తెలిపారు. జేఎన్టీయూ హెచ్ లో విద్యార్థులకు భోధన చేసే 224 మంది కాంట్రాక్టు అధ్యాపకులను ఆర్థిక వ్యవస్థ లో భాగం చేసి సరైన జీతం కల్పించడం లేనప్పుడు, ఈ లక్ష్యాలు ఎలా చేరుకోగలరని అని ప్రశ్నించారు. ఇతర విశ్వవిద్యాలయాల్లో అమలు జరుగుతున్న జీవోలు, జేఎన్టీయూ హెచ్ లో ఎందుకు అమలు చేయటం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 2019 లో శాశ్వత అధ్యాపకులకు ఇచ్చిన .జీఓ. 15, 2021 లో ఔట్ సోర్సింగ్, బోధేనతర సిబంది కి ఇచ్చిన సవరణలను జేఎన్టీయూ హెచ్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన అమలు చేశారని గుర్తు చేశారు. 2018లో కాంట్రాక్ట్ అధ్యాపకులకి ఇచ్చిన జీఓ11ను అమలు చేయకపోవడం వలన వారు తీవ్రంగా వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి జేఎన్టీయూ హెచ్ లో జరిగిన ఒక కార్యక్రమంలో సాంకేతిక విద్యా ప్రమాణాలు గురించి ప్రసంగించారు. ఇది ఒక శుభ పరిణామం అయినప్పటికీ, జేఎన్టీయూ హెచ్ లో ప్రధానంగా కాంట్రాక్టు ఉద్యోగులు ఎక్కువగా పని పనిచేస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి అన్నారు. వీరికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా ఈ లక్ష్యాలు ఎలా సాధించగలరన్నారు. బుర్ర వెంకటేశం ని విద్యార్థుల భవిష్యత్ ప్రగతికి తోడ్పడవలసిందిగా సంఘం బాధ్యులు విజ్ఞప్తి చేశారు

# గోపాల్ ముదిరాజ్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహణ



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు చంపాపేట్ డివిజన్ లోని మాధవ నగర్ కాలనీ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు పూజా కార్యక్రమాన్ని చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ దంపతుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఊరుకొండ రమాదేవి లలిత యమ్మ భాష కడారి రాజేష్ యాదవ్ గారు మరియు కమిటీ సభ్యులు మనోహర్ మరియు శేఖర్ రెడ్డి బబ్లు శ్యామ్ వాసు శివ మధుకర్ కార్తీక్ ముదిరాజ్ సాకేత్ అర్జున్ దీపక్ ముదిరాజ్ భావేష్ మొదలగు వారు పాల్గొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు

# పని మాది,పేరు మీదా? తలసాని తీరుపై సనత్ నగర్ కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం



**ఖైరతాబాద్, అక్టోబరు 07 (నవభూమి ప్రతినిధి),** ప్రజల సమస్యల పై మా నేత అహర్నిశలు కష్ట పడుతుంటే కేవలం పేరు కోసం తాము చేసిన అభివృద్ధి పనుల వద్ద ఫోటో లు దిగి తలసాని తన స్థాయి ని దిగ జర్చుకుంటున్నారని సనత్ నగర్ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు, సోమవారం బన్సీలాలి పేట లో తలసాని పర్యటించి ఫోటో లు దిగడాన్ని తప్పు పట్టారు, తమ నేత కోట నీలిమ ఎంతో కష్ట పడి అక్కడి డ్రైనేజీ సమస్య ను తీర్చారు అని, ఎన్నో ఏళ్ళుగా ఉన్న సమస్య ని అధికారుల తో మాట్లాడి అక్కడి వర్షము నీరు ఆగకుండా పనులు చేయించారు అని స్థానిక నేతలు తెలిపారు, ఐతే సోమవారం కోట నీలిమ తీర్చిన సమస్య వద్దకు తలసాని వెళ్లి పర్యటించడం దారుణం అన్నారు, ముఖ్యం గా ఫ్లెక్సీ లు కట్టుకొని మరి పరిశీలన కి వెళ్లడం సిగ్గు చేటు అన్నారు, పదేళ్లు అధికారం లో ఉండి ప్రజల సమస్య లను పక్కన పెట్టిన మాజీ మంత్రి తలసాని తమ ప్రభుత్వం ఇచ్చే చెక్కులను పంచి తన జేబులో నుండి ఇచ్చినట్టు నటిస్తున్నారు అని సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు ఆరోపించారు, ఇప్పటికైనా మాజీ మంత్రి తలసాని తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఇరా చిరంజీవి, టి పి సి సి ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు ప్రతినిధి డాక్టర్ శివకుమార్ లాల్, అలాగే ఇతర ముఖ్య నాయకులు జి. ఎల్. రమేష్, పండు గౌడ్, పర్శి మహేష్, డి. శ్రీనివాస్, కలీమ్, మునీర్ అభిషేక్ పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు

**కుత్బుల్లాపూర్, అక్టోబర్7: (నవభూమి ప్రతినిధి):** గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ పరిధిలో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మండపాన్ని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి తదితరులు



# ప్రజాస్వామ్యం - రాజ్యాంగ పరిరక్షణ కోసం

- కర్ణాటకలోని కోలార్ నుండి నాగపూర్ వరకు సైకిల్ ర్యాలీ
- అంతర్జాతీయ క్రీడాకారుడు బిఎం శ్రీనివాసులు అభినందించిన
- గద్దర్ ఫౌండేషన్ కార్యదర్శి జీవి సూర్యకిరణ్
- గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సిఎల్ యాదగిరి









**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 7:** ప్రజాస్వామ్యం మరియు రాజ్యాంగ పరిరక్షణ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందని గద్దర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి జీవి సూర్య కిరణ్ చెప్పారు . సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా నుండి అంతర్జాతీయ క్రీడాకారుడు బిఎం శ్రీనివాస్ 1200 కిలోమీటర్ల సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు . యాత్రలో భాగంగా ఆదివారం వెంకటాపురం భూదేవి నగర్ లోని మహాబోధి విద్యాలయంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ సమాధిని సందర్శించారు . 1990 ప్రాంతంలో గద్దర్ కర్ణాటక పర్యటనలో భాగంగా కోలార్ జిల్లాలో తమ కళాశాల హాస్టల్ లో నివాసం ఉండేవారని ఆయనతో ఉండే అనుబంధం ఎప్పటికీ మర్చిపోలేను అని ఆయన స్పష్టం చేశారు . ప్రతి కార్యక్రమాన్ని గద్దర్ స్ఫూర్తితో చేపడుతున్నామని బి ఎం శ్రీనివాస్ చెప్పారు. ఈ సందర్భంగా బిఎం శ్రీనివాస్ సోమవారం ఉదయం ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్ లో మహనీయులు జ్యోతిబాపూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , ప్రజాయుద్ధన ఒక గద్దర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో గద్దర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సూర్యకిరణ్ మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్యం కోసం బి. ఏం శ్రీనివాస్ చేపట్టిన సాహస సైకిల్ యాత్రకు తమ మద్దతు ఉంటుందని అని చెప్పారు . సైకిల్ యాత్ర ఒక చైతన్యమని ఇది నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని గద్దర్ అభిమాన సంఘం అధ్యక్షులు సీఎల్ యాదగిరి చెప్పారు . కర్ణాటకలోని కోలార్ జిల్లా నుండి నాగపూర్ దీక్ష భూమి వరకు నిర్వహిస్తున్న యాత్రను ఆయన అభినందించారు. ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ నుండి ప్రయాణాన్ని ప్రారంభించారు కొంపల్లి జాతీయ రహదారి మీద నుండి మేడ్చల్, తూప్రాన్ , చేగుంట, కామారెడ్డి వరకు చేరుకుని అక్కడినుండి మంగళవారం ఉదయం కామారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్ ,నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ చేరుకుంటారు . అదిలాబాద్ నుండి పర్భని ద్వారా నాగపూర్ అంబేద్కర్ దీక్ష భూమికి చేరుకుంటారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గంపల రాజయ్య సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో 60 ఫిర్యాదులు







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (60) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# అన్ని బస్తీలు అభివృద్ధి పరచడమే మా ముఖ్య లక్ష్యం: కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 7: (నవభూమి ప్రతినిధి)** చింతల్ డివిజన్ లో గల భగత్ సింగ్ నగర్ లో రూ 62 లక్షలతో వేస్తున్న %జజ% రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రోడ్డు నెంబర్ 46 నుండి 53 వరకు ఈ రోడ్లు వేస్తున్నాం మిగితా 54 నుండి 57 వరకు 17 లక్షలతో ప్రతిపాదనలు పంపించాము వచ్చే రెండు నెలలో ఆ రోడ్లు కూడా వేస్తామని అన్నారు ఈకార్యక్రమంలో%చీఘిషాజు%నాగరాజు,సంక్షేమ సంఘము అధ్యక్షులు శ్రీనాథ్,సీనియర్ నాయకులు సంబయ్య, బూమయ్య,మహ్మద్ హాఫిజ్ ,%ఎతీం% పార్టీ అధ్యక్షులు సామ్రాట్, ప్రభాకర్,వరదరాజు,%ంఎ% సెల్ అధ్యక్షులు పంగా రాజు,రాము ముదిరాజ్, శ్రీధర్,%బాఅఎ% రాజు,యూత్ అధ్యక్షులు సాయి కిరణ్ గౌడ్, సుభాష్, చందు, మల్లేష్, జహంగీర్, బాబురావు, ఈశ్వర్, నిఖిల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జెఎస్ ఆస్పత్రిని ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**వనస్థలిపురం గురుద్వారా రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జె.ఎస్. ఆసుపత్రిని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ గారు ప్రారంభించారు. రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ద్వారా వారి మన్ననలు పొందగలరని ఆయన సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బి. శ్రీనివాస, డాక్టర్ జి. జయంతి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ యాదవ్, సదాశివుడు, వేణుగోపాల్ యాదవ్, స్వర్ణ మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.






# వచ్చే విద్యా సంవత్సరం నుండి బీసీ గురుకులాలు

- వచ్చే విద్యా సంవత్సరం నుండి మోడల్ స్కూల్ మాదిరి బీసీ గురుకులలో కూడా పదవ తరగతి పాస్
- కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు
- బీసీ గురుకులాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉండేలా ప్రభుత్వంతో చర్చిస్తున్నాం
- అన్ని గురుకులాల్లో ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు
- బీసీ గురుకుల పాఠశాలలో ఈ నెల 15-31 లోపు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి
- బీసీ గురుకులాలు రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండాలి
- గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి
- హాస్టల్ వార్డెన్ల ప్రమోషన్లపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం
- బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం విద్య కు ప్రథమ స్థానం కల్పిస్తున్నామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు బంజారాహిల్స్ లోని కొమురంభీమ్ భవన్ లో జరిగిన బీసీ సంక్షేమ శాఖ విస్తృత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కలిసి దిశా నిర్దేశం చేశారు క్షేత్ర స్థాయిలో గురుకులాల పనితీరు పై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు రాష్ట్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ లకి మించి తమ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు రాబోతున్నాయని ఇందు కోసం ఈ సంవత్సరానికి 5 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు బీసీ గురుకులాలు రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండాలని ఈ సంవత్సరానికి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని లక్ష్యాన్ని నిర్దేశించారు అధికారుల పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు మెస్ చార్జీల పెంపు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని గ్రీన్ ఛానెల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారు విద్యార్థులు అదనపు కరికులం యాక్టివిటీస్ దృష్టి సారించాలనీ సూచించారు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రస్తుతం మోడల్ స్కూల్ లో అమలవుతున్న మాదిరి గురుకులాల్లో కూడా పదవ తరగతి ఉత్తీర్ణత కాగానే నేరుగా ఇంటర్మీడియట్ కి వెళ్ళేలా విద్యాశాఖకు ఆదేశాలు ఇచ్చారు. గురుకులాల్లో ఇంటర్మీడియట్ కంప్యూటర్ తో పాటు అన్ని కోర్స్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు గురుకులాల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు రెడ్ క్రాస్, ఎన్ సి సి, ఎన్ ఎస్ ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ లలో ప్రతి విద్యార్థి రెండిటిలో ఉండేలా చూడాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం సూచించారు. అన్ని గురుకులాల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఎంసెట్ ,నీట్ కోచింగ్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు గురుకులాల్లో ఏఎన్ఎం లు విధిగా విద్యార్థుల ఎత్తు ,బరువులు కొలవడంతో పాటు రక్తహీనత లేకుండా చూడాలని సూచించారు. గురుకుల సమస్యల పై ఎమ్మెల్యే ,ఎంపి ఆ జిల్లా మంత్రి ,ఎమ్మెల్సీ లు వారి నిధుల నుండి కేటాయించేలా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. దసరా సెలవుల అనంతరం ఈనెల 15 - 31 లోపు ప్రతి గురుకులాల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని వారి నుండి సలహాలు సూచనలు తీసుకొని ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు. దసరా పండగ లోపు రెంటెడ్ గురుకుల భవనాలకు 50 శాతం అద్దె చెల్లిస్తామని యజమాని తో మాట్లాడి భవనాల్లో మౌలిక వసతులు కల్పించేలా వారితో మాట్లాడాలని సూచించారు విద్యార్థులు క్రీడలు , కల్చరల్ యాక్టివిటీస్ , ఫిజికల్ ఫిట్నెస్ , వ్యాసరచన పోటీలు ఏదైనా అంశంపై డిబేట్ లు ,సైన్స్ ఇన్నోవేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్టడీ సర్కిల్ల ద్వారా మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేయాలని ,రికార్డు ఆన్లైన్ క్లాస్ లు నిర్వహించాలన్నారు విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి గురుకుల లో బాక్స్ ఏర్పాటు చేసి ఆర్సిఓ లు పరిశీలించాలని సూచించారు అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల లకు స్థల పరిశీలన చేయాలని త్వరలోనే భావనల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు అన్ని గురుకులాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని 11 వందల కోట్లతో 25 వేల పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించామని 19 వేల మందికి ప్రమోషన్లు ,35 వేల మందికి బదిలీలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు ఎస్సి,ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో నియామకాలు పూర్తి చేశామన్నారు దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న మోడల్ స్కూల్ సిబ్బందికి కూడా బదిలీలు పూర్తి చేశామని తెలిపారు అనంతరం బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్కూల్ కి మంచి చరిత్ర ఉందని నాణమైన విద్యతో పాటు పిల్లల్లో క్రియేటివిటీ పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు 360 రోజుల్లో 300 రోజులు మీతోనే ఉంటారని వారిని మీ సొంత పిల్లల మాదిరి చూసుకోవాలని సూచించారు. నాయకత్వ దోరణి లో బిసి గురుకులాలు వెళ్తున్నాయని సూచించారు. ఎస్సి ,ఎస్టీ, మైనార్టీ గురుకులలకు బీసీ గురుకులాలు ఆదర్శంగా ఉన్నామని తెలిపారు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వచ్చిన తరువాత మౌలిక సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఉండవన్నారు సంవత్సరానికి 5-6 లక్షలు ఫీజ్ కట్టిన అలాంటి స్కూల్ లు ఉండవని ముఖ్యమంత్రి ముందస్తు దృష్టితో కొత్తగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ లు వస్తున్నాయన్నారు ఒక్కో విద్యార్థి ఒక్కో అంశంలో నిపుణులుగా ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు హాస్టల్ వార్డెన్ లు ప్రమోషన్ల పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు వారే సమస్య పరిష్కారం చేసుకొని రావాలని సూచించారు డిబిసిడివోస్ , ఏడిబిసిడివోస్ పోస్టులు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు బీసీ గురుకులాల్లో చదివే పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం సూచించారు సమావేశంలో బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు , ఎంబీసీ కార్పొరేషన్ ఎండీ అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, అడిషనల్ డైరెక్టర్ చంద్ర శేఖర్, జాయింట్ డైరెక్టర్ సంధ్య, నాయి బ్రాహ్మణ ఎండీ ఇందిరా ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,డిబిసిడివోస్,ఏడిబిసిడివోస్, ఆర్సివోస్, డిసివోస్, ప్రిన్సిపల్స్ ,హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు



## నిజాంపేట్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మెయిల్ కొలను నీలా గోపాల్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ , అక్రోబర్ 7:(నవభూమి ప్రతినిధి )** నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవ సంబరాలలో పాల్గొని మహిళా కార్పొరేటర్లు, నిజాంపేట్ మహిళా అధికారులు,ఉద్యోగులు,సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడి,ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ ముందస్తు బతుకమ్మ మరియు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కార్పొరేటర్లు లక్ష్మీ కుమారి,ఎం.సుజాత, %చీవీజ% ఆయా విభాగాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











## రెడ్ క్రాస్ హైదరాబాద్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు బతుకమ్మ ఉత్సవాలు : మామిడి బీంరెడ్డీ తెలిపారు




**ఖైరతాబాద్ ,అక్టోబరు 07 (నవభూమి ప్రతినిధి),** హైదరాబాద్ జిల్లా శాఖ ఆద్వర్యం లో ఎక్కడైనా దేవతలను పూలతో పూజిస్తారు కానీ పూలనే దేవతలుగా పూజించే సాంప్రదాయాని కి న వ ం స్ క రి స్ త్తా తె ల ం గా ణ స ం స్కృ తి ఉట్టిపడేలా జరుగుతాయి. బతుకమ్మ సంబరాలుకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొంటారని మామిడి బీమ్ రెడ్డి తెలియజేశారు స్థలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ జిల్లా శాఖ కార్యాలయం,మాసబ్ ట్యాంక్తేది: 08-10-2024 సమయం సాయంత్రం 04:00 గంటలకు ప్రారంభం రెడ్ క్రాస్ కుటుంబ సభ్యులకు స్వాగతం తెలియజేస్తున్నారు మన ప్రియతమ మామిడి భీంరెడ్డి

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

# నూతన రంగాల్లో ప్రవేశం




**హైదరాబాద్, అక్టోబర్ 7, నవ భూమి ప్రతినిధి-** సింగరేణిని అగ్రగామిగా నిలపడమే మా లక్ష్యం విదేశీ కంపెనీలతో సింగరేణి ఉమ్మడి భాగస్వామ్యం-నూతన రంగాల్లోకి ప్రవేశం సింగరేణి ఖాళీ ప్రదేశాల్లో ఇకపై గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు సింగరేణి ప్రాంతాల్లో నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు అత్యాధునిక వైద్య సేవల కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు దసరా సందర్భంగా అన్ని గనుల్లో విందు, ఉత్పాదకత పెంపుదలపై అవగాహన సింగరేణి ఉద్యోగులకు రూ. 796 కోట్ల లాభాల వాటా పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ నెలలో లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల చెల్లింపు సింగరేణి చరిత్రలోనే అత్యధికం సింగరేణి భవన్, అక్టోబర్ 07, 2024 సింగరేణి సాధిస్తున్న లాభాల్లో కొంత శాతం పక్కన పెట్టి కంపెనీ భవిష్యత్తు కోసం, బహుముఖ వ్యాపార విస్తరణ కోసం ఖర్చు చేయనున్నామని, కేవలం బొగ్గు మాత్రమే కాకుండా ఇతర ఖనిజ పరిశ్రమల్లోకి కూడా సింగరేణి సంస్థ విస్తరించడానికి కృషి చేస్తున్నామని సింగరేణిని అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే ప్రజా భవన్ లో సోమవారం ఉదయం ఆయన సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెక్కుల్ని పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటం తమ ధ్యేయం అని, తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా ప్రణాళికలు రూపందిస్తున్నామని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. లాభాల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా తాము దాపరికాలు చేయడంలేదని, వచ్చిన లాభాల్లో కొంత శాతం సంస్థ కొత్త గనులు ప్రారంభించడానికి, కొత్త వ్యాపారాలు చేపట్టడానికి వినియోగిస్తున్నా మన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో తమ వంతుగా విశేషమైన సేవ చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సేవలను గుర్తిస్తూ తొలిసారిగా లాభాల నుండి ఒక్కొకరికి రూ.5 వేల రూపాయలు చెల్లిస్తున్నామన్నారు.

**లాభాల వాటా, దీపావళి బోనస్ లు, పండుగ అడ్వాన్స్ లు కలిపి రూ. 1261 కోట్ల రూపాయల చెల్లింపు :**

సింగరేణి కార్మికులకు లాభాల వాటా కింద సగటున ఒక్కో కార్మికుడికి 1.90 లక్షల చొప్పున 796 కోట్ల రూపాయలను, దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడికి రూ.93,750 చొప్పున రూ.375కోట్లను, దసరా పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికుడికి రూ.25 వేల చొప్పున 90 కోట్ల రూపాయలను కలిపి కంపెనీ ఈ నెలలో రూ.1261 కోట్ల ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ నెల 3 వ తేదీన పండుగ అడ్వాన్స్ ను ఈ రోజున ప్రజా భవన్ వేదికగా లాభాల వాటా కింద రూ. 796 కోట్లను చెల్లించినట్లు పేర్కొన్నారు. దీపావళి బోనస్ ను పండుగకు ముందు సింగరేణి చెల్లిస్తుందని తెలిపారు. రానున్న కాలంలో బొగ్గు నిల్వలు తగ్గిపోవడంతో పాటు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ కేంద్రాలపై పర్యావరణహిత ఆంక్షలు కూడా ఉంటాయి గనుక సింగరేణి సంస్థ తన మనుగడ కొనసాగించడం కోసం లిథియం వంటి ఇతర పరిశ్రమలలోకి అడుగు పెట్టబోతోందని, థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతో పాటు ఇంకా ఇతర గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తులను చేపట్టనున్నదని పేర్కొన్నారు. కొన్ని విదేశీ కంపెనీలతో కలిసి ఉమ్మడి భాగస్వామ్యంతో అధునాతన ఉత్పత్తుల పరిశ్రమలు కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉన్నవి ఖాళీ ప్రదేశాలు కావని అవి భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లకు ఆవాసాలు కానున్నాయని ఇవే ఇకపై సింగరేణికి నిధులు సమకూర్చే ఆస్తులని తెలిపారు.

**దసరా సందర్భంగా ప్రతి గనిలో విందు-ఉత్పాదకతపై అవగాహన :**

సింగరేణి బాగా పనిచేస్తున్నప్పటికి బొగ్గు ఉత్పత్తి వ్యయం చాలా వరకు తగ్గించుకోవాలని అప్పుడే కంపెనీ కి భవిష్యత్తు ఉటుందన్నారు. బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కార్మికుల ఉత్పత్తి వ్యయం కన్నా కాంట్రాక్టు కార్మికుల ఉత్పత్తి వ్యయం చాలా తక్కువగా ఉందని, ఈ వ్యత్యాసాలను సవరించుకుంటే సింగరేణి సంస్థ మరింత ఎక్కువ లాభాలను, అభివృద్ధిని సాధించగలదన్నారు. కార్మికులకు ఈ వాస్తవాలు వివరించడం కోసం దసరాకు ముందు 11వ తేదీన అన్ని గనుల్లో కంపెనీ ఖర్చుతో పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేయాలని అదే కార్యక్రమంలో కార్మికులకు సంస్థ వాస్తవ పరిస్థితుల్ని ఉత్పత్తి వ్యయం తగ్గింపు, భవిష్యత్తు వ్యాపార విస్తరణ చర్యల గురుంచి దృశ్య రూపంలో వివరించాలని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తాను కూడా స్వయంగా కొత్త గనుల కోసం కేంద్రబొగ్గు శాఖ వారితో మాట్లాడానని, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించానని, సింగరేణి ప్రాంతం నుంచి ఒక్క గని కూడా ఇతరులకు పోకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వానిదే అని ఆయన హర్షధ్వనుల మధ్య ప్రకటించారు. సంక్షేమం విషయంలో ఆకాశమే హద్దుగా పనిచేస్తామని ఖర్చు విషయంలో ఎటువంటి ఆంక్షలు ఉండవని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పేర్కొన్నారని తెలిపారు. త్వరలోనే సింగరేణి వ్యాప్తంగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పబోతున్నామని, అలాగే సింగరేణి ప్రాంతంలో అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## వరద నష్టం పనులకు రూ.11,713.49 కోట్లు విడుదల చేయండి

**(1వపేజీ తరువాయి)**మంత్రిని సీఎం కోరారు. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. తెలంగాణ సరిహద్దుల్లోని మలుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహ ముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పోలీసు దళాలను తీర్చిదిద్దే పనులకు ఉద్దేశించిన ప్రత్యేక మౌలికవసతుల పథకం (ఎస్ఐఎస్)కు తెలంగాణకు కేవలం రూ.6.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని, అవి ఏమాత్రం సరిపోవని అదనంగా రూ.23.56 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

**పునర్విభజన సమస్యలపై....**

పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర పునర్విభన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వక పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా పేర్కొని ఆస్తులు, సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, వాటిలో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలని కేంద్ర మంత్రి షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

**ఐపీఎస్ అధికారులపై**

తెలంగాణ రాష్ట్రానికి అదనంగా 29 అదనపు ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో తెలంగాణకు కేవలం 76 మంది ఐపీఎస్ అధికారులను మాత్రమే కేటాయించారని తెలిపారు. ఐపీఎస్ క్యాడర్‌పై రివ్యూ వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రిని సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి వేడుకలు





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** విజయదశమిని పండుగను పురస్కరించుకొని అంగరంగ వైభవంగా జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజు బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ జి ఓ ఎస్ కాలనీ శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలలో బియన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మరియు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ అమ్మవారి దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి, శరత్ కుమార్, సుధీర్, కామేశ్, పాల్గొన్నారు

# దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలలో,అన్నదాన కార్యక్రమంలో -నగేష్ ముదిరాజ్

**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** సోమవారం రోజు ముషీరాబాద్ డివిజన్ లోని రామ్ నగర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నడం జరిగింది ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేస్తు దుర్గా మాతా ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు నాగులు యాదవ్, జెమిని కాలనీ గోపాల్ గంగపుత్ర, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది









# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- చందానగర్‌లో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 7:** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శక్తి క్యాంటీన్ల పథకం ప్రవేశపెట్టారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ సర్కిల్-21 కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ సోమవారం ప్రారంభమైంది. ఇండియా గ్లోబల్ సంస్థ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా రూ.4 లక్షలు, జిహెచ్ఎంసి ద్వారా ఆర్థిక సహాయం కింద రూ.4 లక్షల ఋణం కలిపి మొత్తం రూ.8 లక్షలతో ఏర్పాటు చేశారు. ఈ క్యాంటీన్ ను చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి, వి.జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి, సర్కిల్ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ అని అన్నారు. ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు రూ.4 లక్షలు ఆర్థిక సహాయం చేసిన పిసిఐ ఇండియా గ్లోబల్ ఎన్జీఓ వ్యవస్థాపకుడు ఎడి ఎబినేజర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, మిర్యాల రాఘవరావు, ఉరిటి వెంకట్రావు, జి.జనార్దన్ రెడ్డి, మందగడ్డ విమల్ కుమార్, అక్బర్ ఖాన్, ఓ.వెంకటేష్, మల్లేష్ గుప్త, కట్ల శేఖర్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్, కనకమామిడి వెంకటేష్ గౌడ్, కరుణాకర్ గౌడ్, పులిపాటి నాగరాజు, స్వయం సహాయక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు కీలకం

- ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరు - శ్రీరాములు అందెల





**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై ప్రజల నుండి సభ్యత్వాలను సేకరించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సభ్యత్వ నమోదు చాలా కీలకమని, ప్రజలు కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని, కావున అన్ని వర్గాల నుండి సభ్యత్వాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,కార్పొరేషన్ సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడ యాదగిరి, రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి,రేసు నర్సింహారెడ్డి, బెల్దే రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, కందికంటి శ్రీనివాస్ గౌడ్, సాయి సంతోష్, సతీష్ నంద,బంగారు సాహిల్ శరత్ చంద్ర, మల్లేష్, ప్రవీణ్ గౌడ్, మహేందర్, శివ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

## ‘గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024’

# ప్రకటించిన ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్

**ఖైరతాబాద్07 అక్టోబర్ ( నవభూమి ప్రతినిధి) :** దసరా %డ% దీపావళి వంటి పండుగల సీజన్లో కస్టమర్లకు మరింత ఆనందం తీసుకురావటానికి ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కొత్త ప్రమోషనల్ స్కీమ్ ‘గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024’ని ప్రారంభించింది. ఈ ఆఫర్ అక్టోబర్ 1 నుండి నవంబర్ 14, 2024 వరకు 45 రోజుల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా మరియు ఛత్తీస్ గడ్ రాష్ట్రాలలో అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాంతాలలో 100 మంది వినియోగదారులు ప్రతిరోజూ 1- గ్రాము బంగారాన్ని గెలుచుకునే అవకాశాన్ని కలిగి ఉండటంతో పాటుగా బంపర్ డ్రాలో పాల్గొనే అవకాశాన్ని కూడా పొందుతారు. గో ఫర్ ఫ్రీడమ్ గోల్డ్ ఆఫర్ 2024’లో పాల్గొనాలనుకునే కస్టమర్లు ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ యొక్క రెండు 1-లీటర్ పౌచ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. వారు పోటీలో పాల్గొనటానికి ఈ దిగువ విధంగా చేయాల్సి ఉంటుంది: కొనుగోలుతో పాటుగా అందించిన కార్డును స్క్రాచ్ చేయడం.స్క్రాచ్ కార్డ్లోని %ు=% కోడ్ని స్కాన్ చేయాల్సి ఉంటుంది. ప్రోగ్రామ్ మైక్రోసైట్లో వారి మొబైల్ నంబర్, పేరు, నగరం మరియు రాష్ట్రాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. వారి మొబైల్ నంబర్కు పంపబడిన ఓటిపి ద్వారా వారి వివరాలను ధృవీకరించడం ప్రమోషనల్ స్కీమ్ వ్యవధిలో, ప్రతి రోజూ 100 మంది లక్కీ కస్టమర్లు 1 గ్రాము బంగారు నాణెం పొందుతారు, విజేతలకు వాట్సాప్ సందేశాలు, ఎస్ ఎం ఎస్ లేదా ఫోన్ కాల్ల ద్వారా తెలియజేయబడుతుంది. విజేతల జాబితా ప్రతిరోజూ www.freedomconsumeroffer.com వెబ్ సైట్ లో ప్రచురించబడుతుంది.



# జాతీయస్థాయిలో తెలంగాణ క్రీడాకారులు మెరుగైన ప్రతిభను కనబరచాలి -అందెల

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి - శ్రీరాములు అందెల

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి-** సోమవారం రోజు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ 2024 చంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం అని ఈరోజు ఓడిపోయిన వారు రేపు మరింత బలంగా కోలుకోని విజేతలుగా నిలవాలని కోరారు అలాగే తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో మెరుగైన ప్రతిభను కనబరిచాలని తెలిపారు అనంతరం గెలుపొందిన వారిని శ్రీరాములు మెడల్స్ తో సత్కరించారు స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ మరియు తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ అభినందనలను తెలిపారు ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శివ కుమార్, స్థానిక కౌన్సిలర్లు రాజమౌని రాజు, జపాల సుధాకర్, బరిగల రాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు









# జెటిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

## రికార్డు స్థాయి అమ్మకాలు బోర్డు 2:1 స్టాక్ స్ప్లిట్ ఆమోదం

**ఖైరతాబాద్, అక్టోబరు 07 (నవభూమి ప్రతినిధి)-** జె.టి.ఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (బిఎస్ఇ: 534600, ఎన్ఎస్ఈ: జెటిఎల్ ఇండస్ట్రీస్) వేగంగా అభివృద్ధి చెందుతున్న స్టీల్ ట్యూబ్ తయారీ కంపెనీ. 2024 ద్వితీయ త్రైమాసికంలో రికార్డు స్థాయి అమ్మకాలు నమోదు చేసింది. కంపెనీ తన చరిత్రలోనే అత్యధిక అమ్మకాలు 1,03,193 మెట్రిక్ టన్నుల ( ఎం టి)ను నమోదు చేసింది. ఇది గత ఏడాది %ు%2 ఎఫ్ యై 24 లో సాధించిన 81,686 ఎం టి కంటే 26.32% అధికం. అలాగే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం . హ్యాచ్1 ఎఫ్ యై 25లో మొత్తం అమ్మకాలు 1,99,593 ఎం టినమోదు చేయబడింది, గత ఏడాది . హెచ్ 1 ఎఫ్ యై24లో 1,59,028 ఎం టి. తో పోలిస్తే 25.49% వృద్ధిని సూచిస్తోంది.అక్టోబర్ 3, 2024న జరిగిన బోర్డు సమావేశంలో, కంపెనీ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. కంపెనీ 2 రూపాయల ముఖ విలువ కలిగిన ఒక ఈక్విటీ షేర్ని, 1 రూపాయి ముఖ విలువ గల రెండు ఈక్విటీ షేర్లుగా విభజించాలని బోర్డు ఆమోదించింది. ఈ నిర్ణయం షేర్ హోల్డర్ల ఆమోదానికి లోబడి ఉంటుంది.2024 ఏప్రిల్‌లో నాభా స్టీల్‌లను సమగ్రంగా కొనుగోలు చేసిన తర్వాత, కంపెనీ వృద్ధిలో కొత్త శిఖరాలను అందుకుంది. మొదటి దశ వాణిజ్య ఉత్పత్తి జూన్‌లో ప్రారంభమైంది, మరియు %ు%2.ఎఫ్ యై 25లో నాభా స్టీల్ 12,776 ఎం టి అమ్మకాల వాల్యూమ్‌ని నమోదు చేసింది, ఎఫ్ యై




25లో 10,726 ఎం టి తో పోలిస్తే ఈ వృద్ధి ఉంది.జె.టి.ఎల్ కంపెనీ ఎగుమతుల విభాగంలో కూడా గొప్ప ప్రగతి సాధించింది. హెచ్ 1ఎఫ్ యై 25లో ఎగుమతులు 18,219 ఎం టి. కి పెరిగాయి, హెచ్ 1 ఎఫ్ యై 24లో 8,897 ఎం టి కంటే 104.74% వృద్ధి జరిగింది. జె.టి.ఎల్ సంస్థకు సంబంధించి, కంపెనీ ఇటీవల మహారాష్ట్రలోని మాంగావ్‌లో జి ఐ ప్లాంట్ విస్తరణను విజయవంతంగా పూర్తి చేసింది.

# మదర్ డైరీలో అభినందన సభ

■ ముఖ్యఅతిథిగా: ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి –** నల్లగొండ రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ లిమిటెడ్ హయత్ నగర్ హైదరాబాద్ నార్మల్ మదర్ డైరీ చైర్మన్గా ఎన్నికై పదవి బాధ్యతలు చేపడుతున్న గుడిపాటి మధుసూదన్ రెడ్డికి అభినందన సభ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరు వారు మాట్లాడుతూ చైర్మన్గా ఎన్నికైన మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు మదర్ డైరీ కి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తాడు పాల సంఘాలకు సకాలంలో డబ్బులు సమకూర్చే విధంగా చూస్తాడు అని తెలియజేశారు చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా ఎన్నిక చేసిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఎలాంటి స్వలాభంగా లేకుండా డైరీ కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి హాజరు అయినారు కొత్తగా ఎన్నికైన సభ్యులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి కర్నాటి జయశ్రీ చల్లా సురేందర్ రెడ్డి రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి కోట్ల జలంధర్ రెడ్డి



కందాల అలివేలు గూడూరు శ్రీధర్ రెడ్డి కస్తూరి పాండు గొల్లపల్లి రాంరెడ్డి మందడి ప్రభాకర్ రెడ్డి కల్లేపల్లి శ్రీశైలం పుప్పాల నరసింహులు మండలి జంగయ్య అగ్రల నరసింహారెడ్డి బత్తుల నరేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముద్దగొని రామ్మోహన్ గౌడు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లేఖ

**(1వ పేజీ తరువాయి)** ప్రైవేట్ మార్కెట్ లో దర పడిపోయినప్పుడు రైతు తిరిగి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముతాడు,లేదా దర ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ అమ్ముకుంటాడు.. ప్రభుత్వానికి ధాన్యం అమ్మితేనే బోనస్ వర్తిస్తుందని,ప్రైవేట్ గా అమ్ముకుంటే బోనస్ వర్తించదనటం రైతును ఆర్థికంగా వంచించటమే అవుతుంది.రైతు కష్టపడి పండించిన పంట ఎక్కడ అమ్ముకోవాలనే స్వేచ్ఛ రైతులకు ఉంది..కాంగ్రేస్ ప్రభుత్వ ఈ బోనస్ చెల్లించే విషయంలోనూ కొర్రీలు పెడుతున్నట్లు సమాచారం.పాత పద్ధతిలోనే కేవలం మద్దతు దరను మాత్రమే రైతులకు చెల్లించి బోనస్ 500/- తర్వాత రైతుల ఖాతాల్లో జమ చేస్తామనటం దాటవేత ధోరణికి నిదర్శనం.ఇప్పటికే కనీసం 50% కూడా కాని రైతురుణమాఫీ పూర్తైందని చెప్పడం,రైతుభరోసాను ఒక సీజన్ కు ఎగ్గొట్టడం,ఇప్పుడు బోనస్ ను తర్వాత చెల్లిస్తామనటం ఇది హామీలను విస్మరించే కుట్రలో బాగమనే భావిస్తున్నాం..ఈ చర్యలు ఏ మాత్రం ఉపేక్షించేదు లేదని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ హెచ్చరిస్తుంది.. క్రాప్ బుకింగ్ ఫోర్టర్ లో వచ్చే దిగుబడిలో ప్రతీ క్వింటాల్ కు 500/- రూపాయలు అకౌంట్ లో వేయాలని,రైతు ధాన్యం ఎక్కడ అమ్మినా బోనస్ ను వారి ఖాతాల్లో వేయాలి,దాటవేయడం కాకుండా వెంటనే బోనస్ ను చెల్లించి ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని,లేని పక్షంలో అది బోగస్ హామీగా ప్రజలు భావిస్తారని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం..

**పెద్ది సుదర్శన్ రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే**
**బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు**

# సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7 (నవభూమి ప్రతినిధి,)** ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్థాననీ ఎమ్మెల్సీ, మేడ్చల్జిల్లాబీఆర్ఎస్అధ్యక్షులుశంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు ఈరోజు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళు తున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తా మన్నారు.... అదేవిధంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవలకు మరియు అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు అందజేశారు.



# శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7(నవభూమి ప్రతినిధి)** లోని యోజకవర్గం దుండిగల్ మునిసిపల్ పరిధి మల్లంపేట్ లో శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా డ్రీమ్ వ్యాలీలో కాలనీ అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని సందర్శించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అనంతరం శ్రీ చైతన్య యూత్, 24వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను వారు ప్రారంభించారు.. ఈ సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ రాఘవేంద్ర గౌడ్, దుండిగల్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షులు మనోజ సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ శామీర్పేట్ రంగయ్య, 24,25వ వార్డు ప్రెసిడెంట్లు రమేష్, లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, నాయకులు కోటేష్, ప్రశాంత్, నందు, ప్రవీణ్ నాయక్, హనుమంత్ నాయక్, అనిల్ రెడ్డి, అరుణ్, వాసవి శ్రీను, మరియు స్థానికులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు











# మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ కలిసిన నూతనంగా ఎన్నికైన సంజయ్ గాంధీ నగర్ గుబురు గుట్ట బస్తి అసోసియేషన్ సభ్యులు

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ నగర్ (గుబురు గుట్ట) కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సభ్యులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ గారిని షాపూర్ నగర్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బస్తీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన బండారు నారాయణతో పాటు ఇతర సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారు అభినందించి, ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాల తోటే బస్తీల అభివృద్ధి సాధ్యమవుతుందని, బస్తీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారంతోపాటు బస్తీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారు వారికి హామీ ఇచ్చారు.వివిధ బస్తీలు, కాలనీల నుండి పలువురు దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పలు ఆహ్వాన పత్రికలను మాజీ ఎమ్మెల్యే గారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజయ్ గాంధీ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షులు బండారు నారాయణ, సభ్యులు రమేష్, రాజు, పరమేష్, గంగా, వెంకటేష్, కిరణ్, రాజేష్, సోహెల్, సుధీర్, మహేష్ యాదవ్, చిన్న, దుర్గేష్, కిరణ్, శ్రీకాంత్, బాలు, అబ్రహం, నగేష్ తదితరులు పాల్గొన్నారు.











# నిరుపేదల పెన్నిధి.మన సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 7(నవభూమి ప్రతినిధి)** చింతల్ బీ ర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన దాదాపు 45 లక్షల రూపాయల విలువగల 114 మంది "సీఎం సహాయనిధి" లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడంలో సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, నిజాంపేట్ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, పరిశే శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, జునైద్, మక్సూద్ అలీ, వాహీద్, ప్రభుదాస్, సాజిద్, పెద్ద వెంకట స్వామి, గుబ్బాల లక్ష్మీ నారాయణ, ఇస్మాయిల్, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఆటో బలరాం, యేసు, మహిళా నాయకురాలు దేవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# వామపక్ష తీవ్రవాద ప్రభావిత, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారుల సమావేశం

**హైదరాబాద్, అక్టోబర్ 7, నవభూమి ప్రతినిధి–** ఢిల్లీ విజ్ఞాన్ భవన్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన వామపక్ష తీవ్రవాద ప్రభావిత (%వాఔజు%) రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉన్నతాధికారుల సమావేశం. సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి వశేషాద్రి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీ వి.శివధర్ రెడ్డి,ఎస్ ఐబీ ఐజీ బి.సుమతి.



